# అట్టహాసంగా దసరా వేడుకలు

సంగారెడ్డి, అక్టోబరు 24 : చెడుపై మంచి గెలిచిన సందర్భంగా చేసుకునే పండుగ దసరా. సోమవారం జ్యోతిర్వాసు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వరశర్మ సిద్ధాంతి దసరా విశిష్టతను ప్రజలకు వివరిస్తూ జమ్మి చెట్టుకు పూజలు చేశారు. సంగీత విభావరిలో గీతలాపనలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. స్థానిక అంబేద్కర్ మైదానంలో రావణదహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణవాసులు కొత్త బట్టలు ధరించి జమ్మి చెట్టుకు పూజలు చేసి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేసి పోలీసు బందోబస్తు అమలు చేశారు. పోలీసు ప్రత్యేక నిఘాతో మైదానంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహించారు.

**శమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు, అక్టోబర్ 24: పటాన్‌చెరు పట్టణంలోని జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే, సత్యనారాయణ, నందీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ పట్టణంలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు.

మైత్రి మైదానంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి ఎప్పటికైనా విజయం సాధిస్తుందన్నారు. ప్రజలందరిని అమ్మవారు దీవించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.


పటాన్‌చెరు : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు


జిన్నారం : దాదిగూడ గ్రామంలో రావణ దహనం


సంగారెడ్డి : దసరా పండుగ విశిష్టతను ప్రజలకు వివరిస్తున్న విద్యాపీఠం సిద్ధాంతి మహేశ్వరశర్మ


సంగారెడ్డి : దసరా వేడుకలు తిలకించేందుకు తరలివచ్చిన పట్టణవాసులు


అమీన్‌పూర్ : దసరా ఉత్సవాల్లో జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి


బొల్లారం : మున్సిపల్ ప్రజలతో కలిసి ఊరేగింపుగా శమీపూజకు తరలివెళ్తున్న మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి


రామచంద్రాపురం : ఆర్సీపురంలో రావణ దహనఖాండలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, పక్కన కార్పొరేటర్ పుష్పానగేశ్


రామచంద్రాపురం : భారతీనగర్ ఎల్ఐజీలో రావణ దహనఖాండలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

## రేపు ఎస్పీ కార్యలయంలో రక్తదాన శిబిరం

సంగారెడ్డి, అక్టోబరు 24 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న జిల్లా పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం, ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఎస్పీ రూపేశ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీసు కల్యాణ మండపంలో ఉదయం 9గంటలకు రక్తదాన శిబిరం, 11గంటలకు సంగారెడ్డి పట్టణ స్టేషన్‌లో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులతో ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకుశాంతి చేకూరాలని పోలీసుశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఎస్పీ తెలిపారు. పట్టణ ప్రజలు, ఔత్సాహిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాల్లో ఉచిత శిక్షణ

బొల్లారం, అక్టోబర్ 24: ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బొల్లారం మున్సిపాలిటీలోని తెలంగాణ ఆదర్శకళాశాల విద్యార్థులకు మియాపూర్ పట్టణానికి చెందిన గ్రీన్‌ట్రెండ్స్ పార్లర్ నిర్వాహకురాలు మమత ఆధ్వర్యంలో బ్యూటీ అండ్ వెల్నెస్ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. పది రోజుల పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా బ్రైడల్ మేకప్, నెయిల్ ఆర్ట్, హెయిర్ స్టైల్, మెహందీ వంటి పలు అంశాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత తరుణంలో మార్కెట్లో బ్యూటీ అండ్ వెల్నెస్‌కు విపరీతమైన క్రేజ్ ఉందని దీనిని ఉపాధి అవకాశాలుగా మార్చుకోవాలని పార్లర్ మేనేజింగ్ డైరెక్టర్ మమత సూచించారు. శిక్షణ సమయంలో మెళకువలను అందిస్తూ ప్రోత్సహించేందుకు ఒకేషనల్ టీచర్లు సహాయపడతారని తెలిపారు. నేయిల్ ఆర్ట్‌లో భవాని, మేకప్‌లో ఖశిఫా సుల్తానా, మెహెందీ, మేకప్‌లో ప్రతిభ రాణి, హెయిర్‌స్టైల్‌లో సన అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కోర్సు పూర్తయిన వెంటనే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు యువతులు గ్రీన్‌ట్రెండ్స్ పార్లర్ 040 –48544544, 9652871166లో సంప్రదించాలని కోరారు. కాగా కళాశాల విద్యార్థులకు స్వచ్ఛందంగా బ్యూటీ అండ్ వెల్నెస్ అంశాలపై శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్న నిర్వాహకులకు కళాశాల ప్రిన్సిపాల్ శైలజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


బ్యూటీఅండ్ వెల్నెస్‌పై శిక్షణలో కళాశాల విద్యార్థులకు మెళకువలు అందిస్తున్న శిక్షకులు

## భెల్ కనకదుర్గాదేవి ఆలయంలో పూర్ణాహుతి

రామచంద్రాపురం, అక్టోబర్ 24: భెల్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరిస్తు ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. ఆలయం ఆవరణలో వేదపండితులు చండీయాగాన్ని నిర్వహించారు. మంగళవారం చండీయాగం చివరి రోజు కావడంతో మహాపూర్ణాహుతిని నిర్వహించారు. భక్తులు పూర్ణాహుతిని తిలకించారు. అమ్మవారు భక్తులకు రాజరాజేశ్వరిదేవి అవతారంలో దర్శనమిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలను అందజేశారు.


రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు


భెల్ కనకదుర్గా ఆలయంలో మహాపూర్ణాహుతి